

యమునా పాఠక్‌కు నియామకపత్రం అందజేస్తున్న సంస్థ జాతీయ అధ్యక్షుడు గోపాల్‌రాయ్

హిందువులు, దేవుళ్ల విగ్రహాలపై దాడులు విచారకరం

పంజాగుట్ట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): దేశంలో హిందువులు, హిందూ దేవుళ్ల విగ్రహాలపై దాడులు జరగడం విచారకరమని విశ్వహిందూ రక్ష పరిషత్ జాతీయ అధ్యక్షుడు గోపాల్‌రాయ్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పరిషత్ జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి యమునా పాఠక్, రాష్ట్ర అధ్యక్షురాలిగా దొంతి శిల్పారెడ్డి, నగర అధ్యక్షురాలిగా ప్రసన్న, నగర అధ్యక్షుడిగా మల్లేష్‌లను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో హిందువుల పరిరక్షణకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువు రాంబాబు, యాక్టర్ వైభవ్ సూర్య, దయానంద్, భవాని, విజయలక్ష్మి, పార్వతి, అశ్విని ఆనంద్,కమల తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించిన గుర్మీత్‌సింగ్ అరోరా

నీరు లేకుంటే జీవం లేదు

● గుర్మీత్‌సింగ్ అరోరా

అమీర్‌పేట, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఈ విశ్వంలో నీరు లేకుండా జీవం లేదని ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్మీత్‌సింగ్ అరోరా అన్నారు. వాటర్ ఎకానమీపై శుక్రవారం రాత్రి అమీర్‌పేటలోని హోటల్ మేరిగోల్డ్‌లో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీరు కేవలం వనరు కాదని, అది ఆర్థిక వ్యవస్థలకు జీవనాధారం అన్నారు. ఈ నెల 30న హైటెక్స్‌లో నిర్వహించే ప్లంబింగ్ కాన్ఫరెన్స్‌లో కొత్త విషయాలను తెలుసుకోవచ్చన్నారు. ఇటీవల బెంగళూర్, చెన్నైలో నీటి కొరతను చూశామని.. అయితే లీకేజీల కారణంగానే 30 నుంచి 40 శాతం నీటినష్టం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 21 నుంచి 23 వరకు హైటెక్స్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరవుతారని చెప్పారు.


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న టీటీఐ ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

పంజాగుట్ట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ ఎన్.వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం పంజాగుట్టలోని అరోరా పీజీ కాలేజీలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం లైసెన్స్ లేని 1700 మందికి, ట్రిపుల్ రైడింగ్ చేసిన వంద మందికి బేగంపేటలోని టీటీఐలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయొద్దని చెప్పారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్ష విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సుష్మ, అంజలి పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకంతో రూ.1.47 కోట్లు లూటీ

బంజారాహిల్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సంస్థ యజమాని సంతకం ఫోర్జరీతో నకిలీ వ్యాపార సంస్థను ఏర్పాటు చేసి రూ.1.47 కోట్లు కాజేసిన అకౌంటెంట్, అతడి భార్య సోదరుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. నగరానికి చెందిన సునీల్‌నారంగ్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 31లో అమర్ జ్యోతి బిల్డింగ్‌లో ఏషియన్ ముక్త ఏ2 సినిమాస్ పేరిట సంస్థ నిర్వహిస్తున్నాడు. ఇక్కడ అకౌంటెంట్‌గా ఏడేళ్లుగా పనిచేస్తున్న విశ్వనాథ్‌రెడ్డి రెండు డమ్మీ కంపెనీలకు యజమానులుగా అతడి భార్య సాఫియానసీర్, సోదరుడు రాజశేఖర్ రసీం, స్నేహితుడు శశాంక్‌లను నియమించాడు. అనంతరం సంస్థ యజమాని సంతకాలు ఫోర్జరీ చేసి రూ.1.47 కోట్లను మళ్లించాడు. సునీల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

అమీర్‌పేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వృద్ధురాలి మెడలో గొలుసు తెంచుకుపోయిన నిందితుడిని ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం ఏసీపీ వెంకటరమణ వివరాలను వెల్లడించారు. బోరబండ హబీబ్ ఫాతీమానగర్‌కు చెందిన గుడిమెట్ల గోపినాథ్(25) శుక్రవారం సాయంత్రం జెక్‌కాలనీలో సాయంత్రం వాకింగ్ చేస్తున్న అలమూరి కృష్ణకుమారి(64) మెడలోని బంగారు గొలుసును తెంచుకుని ద్విచక్రవాహనంపై పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అమీర్‌పేట గురుద్వారా సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని బంగారు గొలుసు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

స్కేటింగ్‌పై పెరుగుతోన్న ఆసక్తి

● చిన్నారులతో పాటు యువత మొగ్గు
● వినోదంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు
● పిల్లలను ప్రోత్సహిస్తోన్న పేరెంట్స్

బంజారాహిల్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): శరీర వ్యాయామంతో పాటు వినోదాన్ని పంచే స్కేటింగ్‌పై చిన్నారులు, యువత ఆసక్తి చూపుతున్నారు. వరకు హుషారు చూపిస్తున్నారు.వేసవి వచ్చిందంటే చాలు పిల్లల, విద్యార్థులు, యువకులు స్కేటింగ్ చేసేందుకు ఎక్కువ శాతం మొగ్గు చూపుతున్నారు. ప్రతిరోజూ స్కేటింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని వైద్యులు చెబుతున్నారు. దీంతో నగరంలో స్కేటింగ్ నేర్చుకునే వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది.

ఆసక్తి చూపుతున్న బస్తీవాసులు..

ఎత్తు పల్లాలు లేకుండా రోడ్లు కనిపిస్తే చాలు అక్కడ విద్యార్థులు స్కేటింగ్ చేసేస్తున్నారు. నిరుద్యోగ యువకులు వారానికి రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. తక్కువ ఖర్చుతో స్కేటింగ్ నేర్చుకునే అవకాశం ఉండటంతో బస్తీ వాసులు కూడా తమ పిల్లలను శిక్షణ కోసం పంపిస్తున్నారు. మున్సిపల్ గ్రౌండ్స్, ఖాళీ స్థలాల్లో స్కేటింగ్‌లో శిక్షణ పొందుతుండగా, కొన్ని ప్రైవేటు పాఠశాలలు సైతం స్కేటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి.

జాగ్రత్తలు అవసరం..

స్కేటింగ్ నేర్చుకోవాలనుకుంటే ముందుగా మంచి శిక్షకుడిని ఎంచుకోవాలి. స్కేటింగ్ వీల్స్‌ను శిక్షకుడు సూచించిన వాటిని మాత్రమే కొనుగోలు చేయాలి. చిన్నపిల్లలైతే వారితో తల్లిదండ్రులు ఉండటం మంచిది. స్కేటింగ్ చేసేవారు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. స్కేటింగ్ పాడ్ కాళ్లకు వేసుకునే ముందు తప్పని సరిగా షూ ధరించాలి. మోకాలికి, మోచేతికి ప్యాడ్‌లు, తలకు హెల్మెట్ తప్పనిసరి.


జూబ్లీహిల్స్‌లో స్కేటింగ్ చేస్తున్న విద్యార్థులు

ఏకాగ్రత పెరుగుతుంది

చిన్న వయసు నుంచే శిక్షణ పొందితే ఆరోగ్యపరంగా మేలు జరుగుతుంది. స్కేటింగ్ చేసే చిన్నారుల్లో ఏకాగ్రత పెరుగుతుంది. గతంలో కన్నా ఇప్పుడు తల్లిదండ్రుల్లో మార్పు వచ్చింది. స్కేటింగ్‌లో రాణించేలా తమ పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణిస్తున్నారు.

\- సత్యనారాయణ, స్కేటింగ్ శిక్షకుడు

మతవిద్వేషాలకు కేంద్రంగా పార్లమెంట్

● ప్రొ. ఘంటా చక్రపాణి

పంజాగుట్ట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): దేశంలో మత రాజకీయాలు ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయని పలువురు వక్తలు ఆరోపించారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హైదరాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే మతోన్మాద రాజకీయ కుట్రలపై ప్రజలను చైతన్య పరుద్దాం అనే అంశంపై పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన భగత్‌సింగ్ వందేళ్ల క్రితమే మత రాజకీయాలు ప్రజలను ప్రభావితం చేయడంపై వ్యాసాలు రాశారని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాల్సిన పార్లమెంటును మతవిద్వేషాలకు కేంద్రంగా మార్చుకుని రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలనుకుంటున్న మతోన్మాద శక్తులను ఎదుర్కోవడానికి కమ్యూనిస్టు పార్టీలు ముందుకు రావాలని ఆయన సూచించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ మాట్లాడుతూ.. ఎంఐఎం, బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజలను బలి చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవికుమార్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

సెక్స్ వర్కర్లను చిన్నచూపు చూడొద్దు

● హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్

బంజారాహిల్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వృత్తితో సంబంధం లేకుండా రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులు కల్పించిందని హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవా సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. పొట్టకూటి కోసం సెక్స్ వర్కర్లుగా పనిచేస్తున్న వారిని చిన్నచూపు చూడాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జూబ్లీహిల్స్‌లోని డా. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో 'సెక్స్ వర్కర్ల హక్కులు- స్వచ్ఛంద సంస్థలకు అవగాహన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ.. వేశ్యవృత్తిలో ఉన్న వారితో పాటు వారి పిల్లలకు అందాల్సిన హక్కుల కోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ విభాగాలు కృషి చేయాలని కోరారు. స్వతహాగా సెక్స్‌వర్క్ చేయడం నేరం కాదని.. ఎవరైనా బలవంతంగా చేయిస్తేనే పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సాథీ సంస్థ ప్రతినిధులు మనీష్ ముదలియార్, టీ.మహేందర్, రామకృష్ణన్, సుధా ఝా పాల్గొన్నారు.

అంబేడ్కర్ వర్సిటీలో కొనసాగిన నిరసనలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అతి తక్కువ ఖర్చుతో పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందిస్తున్న ఏకైక విశ్వవిద్యాలయం డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయమని జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ అన్నారు. విశ్వవిద్యాలయ పది ఎకరాల స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను నిరసిస్తూ అంబేడ్కర్ వర్సిటీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు శనివారం నిరసన కొనసాగించారు. జేఏసీ కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ విశ్వవిద్యాలయం లక్షల మంది విద్యార్థులకు సేవలను అందించిందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్‌పర్సన్ ప్రొ.పల్లవీ కాబ్డే, సెక్రటరీ జనరల్ మహేష్ గౌడ్, జేఏసీ నేతలు డా.యాకేష్ దైద, కాంతం ప్రేమ్‌కుమార్, ప్రొ.పుష్పాచక్రపాణి, డా.అవినాష్, డా.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

సచివాలయం ముట్టడికి ఏఐఎస్‌ఎఫ్ యత్నం

ఖైరతాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) సచివాలయం ముట్టడికి యత్నించింది. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు నుంచి ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ నిరసనకారులు సచివాలయం వైపు వెళుతుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ.స్టాలిన్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే ఫీజులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ప్రతినిధులు రామకృష్ణ, బానోతు రఘురామ్, జి.క్రాంతి, రెహమాన్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.



సచివాలయం ముట్టడికి బయల్దేరిన ఏఐఎస్‌ఎఫ్ ప్రతినిధులు

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి

● కేఏ పాల్ డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల శాసనసభ్యత్వంపై శాసనసభ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని అన్నారు. శనివారం, ఇక్కడ తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేఏ పాల్ మాట్లాడారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పొంగులేటి చిట్టా విప్పాలా? అని ప్రశ్నించారు. వయనాడ్‌లో ప్రియాంకగాంధీ నామినేషన్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్‌ను వాడారని ఆరోపించారు. ఆ హెలికాప్టర్ ద్వారా రూ.100-200 కోట్లు తరలించారన్న ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో వరదల సమయంలో హెలికాప్టర్‌ను ఉపయోగించకుండా రాజకీయ అవసరాల కోసం వాడారని కేఏ పాల్ అన్నారు.

అందరికీ అందుబాటులో ల్యాబ్ వజ్రాలు

● నటి మంచు లక్ష్మి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గనుల నుంచి సేకరించిన వజ్రాలకు, ల్యాబ్‌లలో అభివృద్ధి చేసిన వజ్రాలకు పెద్ద తేడా ఉండదని మంచు నటి మంచు లక్ష్మి అన్నారు. గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన లైమ్‌లైట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ స్టోర్‌ను శనివారం సాయంత్రం ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. గనుల నుంచి తీసిన వజ్రాలు కొందరికే అందుబాటులో ఉంటే, ల్యాబ్‌లలో అభివృద్ధి చేసిన వజ్రాలు అందరికీ చేరువలో ఉంటాయన్నారు. కార్యక్రమంలో లైమ్‌లైట్ డైమండ్స్ సంస్థ డైరెక్టర్ నీరవ్ భట్ పాల్గొన్నారు.


లైమ్‌లైట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ షో రూమ్ ప్రారంభోత్సవంలో నటి మంచు లక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న నరేష్‌మాదిగ

మాదిగలకు సీఎం ద్రోహం చేశారు

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌మాదిగ

ఖైరతాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకొచ్చాకే ఉద్యోగాలను భర్తీ చేయలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ నెల 30న ఖైరతాబాద్‌లో జరగనున్న మాదిగల ధర్మయుద్ధ దీక్ష సందర్భంగా శనివారం ఖైరతాబాద్ మోడరన్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు సీఎం ద్రోహం చేశారని ఆరోపించారు. 30న జరిగే సభకు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామరపు శ్రీనివాస్‌మాదిగ, ఎంఎస్‌పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నరసింహారావుమాదిగ, జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్‌మాదిగ పాల్గొన్నారు.


సదస్సులో పాల్గొన్న అతిథులు

నర్సింగ్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

సనత్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో నర్సింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టీఎన్‌ఏఐ) దక్షిణ ప్రాంత ఉపాధ్యక్షురాలు డాక్టర్ జెయినీ కెంప్ కోరారు. ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 5వ ద్వైవార్షిక వేడుకలను పురస్కరించుకొని శనివారం సనత్‌నగర్ సెయింట్ థెరిసా స్కూల్ ఆవరణలో జేఎంజే స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సింగ్ సేవలు మరింత విస్తృతం చేసేందుకు వీలుగా నర్సింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌ఏఐ డిప్యూటీ సెక్రటరీ జనరల్ సంఘమిత్ర, రిజిస్ట్రార్ టి.విద్యావతి, ఇన్‌చార్జ్ డీడీ నర్సింగ్ ప్రొఫెసర్ విద్యులత పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెరగాలి

● జస్టిస్ సూరేపల్లి నందా

బంజారాహిల్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మారుతున్న జీవన శైలి, ఒత్తిడి క్యాన్సర్‌కు ప్రధాన కారణంగా మారుతుందని హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా అన్నారు. ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం పురస్కరించుకొని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో రెనోవా సెంచరీ హాస్పిటల్ నుంచి రోడ్డు నంబర్ 1 సిటీ సెంటర్ వరకు 3 కిలో మీటర్ల వాక్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ సమస్యలు ఎక్కువగా కనిస్తున్నాయని, అవగాహన లేకపోవడంతో చాలామంది ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమం తప్పని వ్యాయామం, సరైన జీవన శైలితో పాటు ధూమపానం, మద్యపానం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ జూలూరి మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే నయం చేసుకోవచ్చన్నారు. రొమ్ములో ఏవైనా గడ్డలు ఉన్నాయా? చర్మం రంగు మారిందా? రొమ్ముల సైజుల్లో ఏవైనా తేడాలున్నాయా? మహిళలు పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈఓ రవీంద్రనాథ్ గరగ, డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ ఉదయ్‌కుమార్ పునుకొల్లు, డాక్టర్ అశ్విన్‌పండిట్, డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


3కే రన్‌ను ప్రారంభిస్తున్న జస్టిస్ సూరేపల్లి నందా

చెత్త రహిత రహదారులే లక్ష్యం

సర్కిల్-19 శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్

ఇంటర్వ్యూ...

బోరబండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజల సహకారంతో రహదారులను చెత్త రహితంగా మారుస్తున్నామని సర్కిల్-19 శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.

పరిశుభ్రతపై ఎలాంటి దృష్టి సారించారు?

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చు. పారిశుధ్య సమస్య ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ఎప్పటికప్పుడు రోడ్లపై చెత్తను తొలగిస్తున్నాం. మా పరిధిలో పనిచేస్తున్న ఆర్‌పీలు, ఎస్‌ఎఫ్‌ఏలను సమన్వయం చేసుకుంటూ బస్తీలను స్వచ్ఛంగా మార్చే ప్రయత్నం చేస్తున్నాం.

మీ పరిధిలో ఎన్ని గ్రూపులు పనిచేస్తున్నాయి?

మా పరిధిలో 86 గ్రూపులు పనిచేస్తుండగా.. 140 చెత్త సేకరణ ఆటోలు, 7 రాంకీ వాహనాలతో చెత్తను జవహర్‌నగర్ నుంచి దమ్మాయిగూడకు నిరంతరం తరలిస్తున్నాం.


విజయ్‌కుమార్

సిబ్బంది సహకారంతో ప్రధాన రహదారులు, బస్తీలను చెత్త రహితంగా మార్చడంలో భాగంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

బస్తీలలో చెత్త సేకరణ ఎలా సాగుతోంది?

ప్రతిరోజూ 140 ట్రాలీ ఆటోలతో బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరిస్తున్నాం. కృష్ణకాంత్ పార్కు పక్కన ఉన్న జవహర్‌నగర్‌లో నిల్వ చేసి, అక్కడి నుంచి రాంకీ వాహనాల్లో దమ్మాయిగూడ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నాం.

రహదారులను చెత్త రహితంగా చేసేందుకు ప్రణాళిక ఉందా?

ప్రధాన రహదారులపై చెత్త వేసేందుకు 58 పెద్ద, 28 చిన్న పాయింట్‌లు ఉన్నాయి. అయితే చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించి ఆ పాయింట్‌లను తొలగించి అక్కడ పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేశాం.

జిమ్‌లో సమస్యలకు పరిష్కారం

● కార్పొరేటర్ ప్రత్యేక చొరవ

బంజారాహిల్స్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని షౌకత్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన జిమ్‌లో విరిగిన పరికరాలు, భవనం చుట్టూ పేరుకుపోయిన చెత్త కుప్పలతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీంతో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించారు. స్థానికుల అభ్యర్థన మేరకు నాలుగు సంవత్సరాల క్రితం యువకులు కసరత్తులు చేసుకునేందుకు ఇక్కడ జిమ్‌ను ఏర్పాటు చేశారు, నిర్వాహణ బాధ్యత జీహెచ్‌ఎంసీ చూసుకుంటుంది. మొదట్లో బాగానే నడిచినప్పటికీ క్రమేపీ జిమ్‌కు వచ్చే వారి సంఖ్య తగ్గిపోయింది. పర్యవేక్షణ లేకపోవడంతో కొంత మంది జిమ్ పరికరాలను విరగ్గొట్టారు. దీంతో కమ్యూనిటీహాల్‌కు తాళం వేశారు. స్థానికులు చెత్త వేయడతో హాల్ చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొని దోమలు వృద్ధిచెందాయి. బస్తీ వాసులు నుంచి ఫిర్యాదులు అందటంతో వెంకటేశ్వరనగర్ కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి కమ్యూనిటీ హాల్‌ను సందర్శించారు. జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో పాటు బస్తీ వాసులు కమిటీగా ఏర్పడి నిర్వాహణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.


కమ్యూనిటీ హాల్ వద్ద చెత్తను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బాల్య వివాహాలపై అవగాహన కోసం రూపొందించిన పోస్టర్‌ను జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌పై దాడిని ఖండిస్తూ ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఆ పార్టీ నాయకులు



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కులగణనపై నిర్వహించిన పబ్లిక్ హియరింగ్‌లో మాట్లాడుతున్న బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు

రూ.1500 కోట్లకు కుచ్చుటోపీ!

● న్యాయం చేయాలంటున్న ధన్వంతరీ ఫౌండేషన్ బాధితుల ఫోరం

మంత్రాలయం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాదుకు చెందిన ధన్వంతరీ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ పంతాంగి కమలాకర్‌శర్మ రూ.1500 కోట్లు కుచ్చుటోపీ పెట్టారని, తమకు న్యాయం చేయాలని ధన్వంతరీ ఫౌండేషన్ బాధితుల ఫోరం సభ్యులు కోరారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్ శర్మ, సభ్యులు శేషగిరిరావు, రంగారావు, రాజ్యలక్ష్మి విలేకరులతో మాట్లాడారు. 2004లో బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం హైదరాబాదుకు చెందిన ధన్వంతరీ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థను మరికొందరితో కలిసి కమలాకర్‌శర్మ ఏర్పాటు చేశారని చెప్పారు. ఇందులో దాదాపు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడుకు చెందిన 400 మంది బ్రాహ్మణులను సభ్యులుగా చేర్చి 15 నుంచి 20 శాతం వడ్డీ ఇస్తామని ఆశ చూపి రూ.లక్ష నుంచి రూ.3 కోట్ల వరకు తీసుకున్నారని ఆరోపించారు. ఇచ్చిన రెండేళ్ల వరకు కొంతమందికి చెప్పిన ప్రకారం వడ్డీ ఇచ్చారన్నారు. అయితే 2023 నుంచి కమలాకర్ శర్మ తప్పించుకు తిరుగుతూ దాదాపు రూ.1,500 కోట్లు మోసం చేశారన్నారు. అధిక వడ్డీ వస్తుందని, బ్రాహ్మణుల కోసమే అని చెప్పడంతో అనేక మంది రిటైర్డు ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు ఇందులో చేరారని చెప్పారు. 2024లో ధన్వంతరి ఫౌండేషన్ బాధితుల ఫోరం ఏర్పాటు చేసుకుని మోసం చేసిన వ్యక్తి కోసం వెతుకుతున్నామని చెప్పారు. మంత్రాలయంలో బ్రాహ్మణులు ఎక్కువగా ఉండటంతో రాఘవేంద్రస్వామి పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారన్నారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులను కలిసి కమలాకర్‌శర్మ చేసిన మోసాల గురించి వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ధన్వంతరీ ఫౌండేషన్ బాధితుల ఫోరం నాయకులు

భూ లక్ష్మమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

తిరుమలగిరి, అక్టోబరు 26 (ఆంధ్ర జ్యోతి): బొల్లారం డౌటన్ బజార్‌లోని భూ లక్ష్మమ్మ దేవాలయంలో శనివారం నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, అర్చన, కుంకుమార్చన, పుష్పార్చన, పాలాభిషేకం లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రిని పురస్కరించుకొని దుర్గా మాతకు భక్తులు సమర్పించిన ఒడిబియ్యాన్ని వండి అన్నదాన ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పూస పద్మారావు, పీ. సంతోష్, కేఎన్. మోహన్ రావు, జీ. మహేష్, కేఎన్. సీ.రవి పాల్గొన్నారు.



బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న మేకల సారంగపాణి తదితరులు

బీజేపీ సభ్యత్వ నమోదుకు అపార స్పందన: మేకల

సికింద్రాబాద్, అక్టోబరు26 (ఆంధ్ర జ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదుకు అపారమైన స్పందన వస్తోందని బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ రోజురోజుకూ బలోపేతమవుతున్నదని పేర్కొన్నారు. సీతాఫల్‌మండి డివిజన్‌లో శనివారం అంబాల రాజేశ్వర్‌రావు నేతృత్వంలో ఇంటింటికి తిరిగి మేకల బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సభ్యత్వ నమోదు కన్వీనర్ కనకట్ల హరి, కంది నాగేశ్వర్‌రెడ్డి, పోచయ్య, రాముపర్మ, రామకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్ వీరయ్య, ప్రొ. గోవర్ధన్

ఓయూలో ముగిసిన గణిత జాతీయ సదస్సు

తార్నాక, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రొ. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఓయూలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, క్విజ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు, సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొ. డా. గోవర్ధన్ మాట్లాడుతూ గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో అందించిన సేవలను కొనియాడారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో గణిత శాస్త్ర విద్యార్థుల పాత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.వీరయ్య, ప్రొ.ఎస్. కిషన్, బి.సురేందర్ రెడ్డి, వి.ధనలక్ష్మి, ఎస్.హరిసింగ్ నాయక్, నాగరాజు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ

చైన్ స్నాచర్ అరెస్ట్

అమీర్‌పేట, అక్టోబరు 26 (ఆంధ్ర జ్యోతి): వృద్ధురాలి మెడలో గొలుసు తెంచుకుపోయిన నిందితుడిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శనివారం ఏసీపీ వెంకటరమణ వివరాలను వెల్లడించారు. బోరబండ హబీబ్ ఫాతిమానగర్‌కు చెందిన గుడిమెట్ల గోపినాథ్(25) జియో ఫైబర్‌లో టెక్నీషియన్‌గా పనిచేసి ఇటీవల మానేశాడు. శుక్రవారం సాయంత్రం జెక్‌కాలనీలో సాయంత్రం వాకింగ్ చేస్తున్న అలమూరి కృష్ణకుమారి(64) మెడలోని బంగారు గొలుసును తెంచుకుని ద్విచక్రవాహనంపై పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అమీర్‌పేట గురుద్వారా సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని బంగారు గొలుసు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, ఎం.గోపాల్, వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జంగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వృద్ధుడి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి గాయాలతో అక్కడికక్కడే మరణించిన ఘటన గుండ్లపోచంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి - బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం గుర్తుతెలియని 65 ఏళ్ల వృద్ధుడు పట్టాల పక్కన చనిపోయి ఉన్నాడు. రైలు నుంచి జారి పడిపోయి చనిపోయినట్లు రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే స్టేషన్‌లో అనారోగ్యంతో వృద్ధుడి మృతి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వృద్ధుడు చనిపోవడంతో మృతదేహాన్ని రైల్వే పోలీసులు గాంధీ మార్చురీకి తరలించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి వివరాల ప్రకారం.. ప్లాట్‌ఫాం నెంబరు 3లో 65 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉన్నాడన్న సమాచారంతో రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనారోగ్యంతో మరణించినట్లు రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైవర్ సాబ్.. జర రోకో!

తుకారాంగేట్‌లో బస్‌షెల్టర్లు లేక అవస్థలు ● ఉరుకులు పరుగులతో బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు ● రోడ్డు మీదే ఆగుతున్న బస్సులు

అడ్డగుట్ట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌కు నలభై ఏళ్ల చరిత్ర ఉన్నా.. ఇప్పటి వరకు ఎక్కడా బస్ షెల్టర్ లేకపోవడం విచారకరం. బస్ షెల్టర్ల కోసం స్థానిక నేతలకు ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ఇంత వరకు వేయలేకపోయారు. డివిజన్‌లో అడ్డగుట్ట చౌరస్తా, తుకారాంగేట్ చౌరస్తా, రియో పాయింట్ హోటల్, చంద్రయ్య హోటల్ వద్ద ముఖ్యంగా నాలుగు ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు ఆగుతాయి. ఇక్కడ ప్రధాన కూడళ్ల వద్ద బస్టాపులతో పాటు బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు ఎండి వానకు తడిసి పోతున్నా బస్ షెల్టర్లు వేయడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారు.

ఆర్టీసీ అధికారులకు ఏ మాత్రం బస్టాపు వేద్దామన్న ఆలోచన రాలేదు. అతిపెద్ద మురికి వాడగా పేరున్న అడ్డగుట్ట నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే



రియో పాయింట్ హోటల్ ఎదురుగా లేని బస్‌షెల్టర్



అడ్డగుట్ట చౌరస్తాలో కానరాని బస్ షెల్టర్

వారి సంఖ్య వేలల్లో ఉన్నా.. ఉదయం వేళలో విద్యార్థులతో పాటు వృత్తి ఉద్యోగాలకు వెళ్లే వారు బస్సు కోసం రోడ్డుపైనే నిలబడాల్సి వస్తోంది. బస్సు రాగానే గుంపులు గుంపులుగా బస్సు ఎక్కి ప్రమాదాలకు గురవుతున్నారు. తుకారాం గేట్ బస్టాపు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లేందుకు 38 ఈఎక్స్ బస్సులు, తుకారాంగేట్ నుంచి నాంపల్లి వైపు వెళ్లే 38 టి బస్సులు నడుస్తున్నా ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. బస్సు కోసం ప్రయాణికులు దుకాణాల ముందు.. నీడ కింద తలదాచుకుంటున్నారు. తుకారాంగేట్ చౌరస్తాలో ఆరేళ్ల క్రితం లాలాపేట్ లయన్స్ క్లబ్ నిర్వాహకులు కొందరు తుకారాంగేట్ చౌరస్తాలో బస్టాపు వేద్దామని వస్తే స్థానిక నాయకుడు ఒకరు అడ్డుకోవడంతో లయన్స్ క్లబ్ నిర్వాహకులు బస్ షెల్టర్ వేసేందుకు ముందుకు రాలేదు. అప్పటి నుంచి ఇక్కడ బస్టాపులు వేసేందుకు ఏ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడంలేదు.

స్థలం ఉన్నా బస్టాపు వేయలేదు



తుకారాంగేట్ చౌరస్తా, అడ్డగుట్ట చౌరస్తా, చంద్రయ్య హోటల్ వద్ద రోడ్డుకు ఇరువైపులా పుట్‌పాత్‌లపై అనుకూలమైన స్థలం ఉన్నా.. ఆర్టీసీ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోలేదు. చిన్న బస్టాపు అయినా పర్వాలేదని వారిని ఎన్నిసార్లు కోరినా అధికారుల్లో స్పందనలేదు.

\- వెంకటేష్ గౌడ్

ఎన్నో సార్లు ఆర్టీసీ అధికారులను కోరాం



తుకారాంగేట్, అడ్డగుట్టలో బస్ షెల్టర్, ప్రధాన బస్టాపులు వేయాలని కంటోన్మెంట్ ఆర్టీసీ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసి ఏళ్లు గడుస్తున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోలేదు. బస్టాపు లేకపోవడం కారణంగా స్కూలుకు వెళుతున్న చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. బస్ పాస్ ఉన్నందున అందరూ బస్సుల కోసమే వేచి చూస్తారు.

\- సువర్ణ

వృద్ధులు, వికలాంగులకు నరకయాతన



అడ్డగుట్ట అనగానే గుర్తుకొచ్చేది వడ్డెర బస్తీ.. చిన్న చిన్న చిరు వ్యాపారస్తులతో పాటు వందలాది మంది వివిధ పనుల కోసం అడ్డగుట్ట నుంచి వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. బస్టాపు, బస్ షెల్టర్ లేకపోవడం కారణంగా రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురుచూస్తుంటాం. వృద్ధులు వికలాంగులు నరకయాతన పడుతున్నారు.

\- భాగ్య

చురుకుగా ముత్యాలమ్మ ఆలయ మరమ్మతు పనులు

రెజిమెంటల్‌బజార్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పునఃనిర్మాణ పనులు చేపట్టిన విషయం విదితమే. సుమారు రూ.30 లక్షలతో ఫ్లోరింగ్, గ్రిల్స్, టైల్స్, పెయింటింగ్, అమ్మవారి పంచలోహ విగ్రహం పనులు చేయనున్నారు. మహాకాళి ఏసీపీ సర్దార్ సింగ్, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ పర్యవేక్షణలో భద్రత కొనసాగుతోంది.



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్, జలంధర్‌గౌడ్

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

సికింద్రాబాద్, అక్టోబరు 26 (ఆంధ్ర జ్యోతి): రాంగోపాల్‌పేట్ డివిజన్ కళాసిగూడ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాలులో శనివారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. కిమ్స్ ఫౌండేషన్ రీసెర్చ్ సెంటర్, జనహిత సేవా ట్రస్ట్, మక్తాల, శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణాశ్రీనివాస్‌గౌడ్, మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జలంధర్ గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, నృసింహమూర్తి, నందకుమార్, కల్యాణ్‌కుమార్, వి.ఆంజనేయులు, విజయ్, సుబ్రహ్మణ్యం, వెంకటచారి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

2న ‘ఆల్ సోల్స్ డే’కు ఏర్పాట్లు చేయాలి

● సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, అక్టోబరు 26, (ఆంధ్ర జ్యోతి): నవంబర్ 2న నిర్వహించే ఆల్ సోల్స్ డే (పవిత్ర ఆత్మలదినం)కు అన్ని ఏర్పాట్లు చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం మారేడుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బన్సీలాల్ పేటలోని బోయగూడలో గల క్యాథలిక్ గ్రేవ్ యార్డ్‌లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆల్ సోల్స్ డే సందర్భంగా గ్రేవ్ యార్డ్‌కు వేలాది మంది వస్తారని, వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వసతులు, సౌకర్యాలు కల్పించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, ఈఈ సుదర్శన్, హార్టికల్చర్ అధికారి గణేష్, ఎలక్ట్రికల్ ఎడి మోహన్, స్ట్రీట్ లైట్ ఏఈ భరత్, శానిటేషన్ డీఈ ధర్మారెడ్డి, గ్రేవ్ యార్డ్ నిర్వాహకులు జయరాజ్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్ శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మీపతి రమణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే పద్మారావు

సికింద్రాబాద్, అక్టోబరు 26(ఆంధ్ర జ్యోతి): సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావ్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్రాజు నేతృత్వంలోని ఇంజనీరింగ్ అధికారులు శనివారం సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో



ఇంజనీరింగ్ అధికారులతో పద్మారావుగౌడ్

పద్మారావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ దీపావళికి అన్ని శ్మశాన వాటికల్లో ఏర్పాట్లు పూర్తిచేయాలని, రానున్న ఆల్ సోల్స్ డేను పురస్కరించుకొని క్రిస్టియన్ శ్మశాన వాటికల్లో సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

లాలాపేట్, అడ్డగుట్ట మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్మాణంతోపాటు వార్డు కార్యాలయం ఏర్పాటు పనులు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించిన గుర్మిత్‌సింగ్ అరోరా

నీరు లేకుంటే జీవం లేదు : గుర్మిత్‌సింగ్ అరోరా

అమీర్‌పేట, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఈ విశ్వంలో నీరు లేకుండా జీవం లేదని ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్మిత్‌సింగ్ అరోరా అన్నారు. వాటర్ ఎకానమీపై శుక్రవారం రాత్రి అమీర్‌పేటలోని హోటల్ మేరీగోల్డ్‌లో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీరు కేవలం వనరు కాదని, అది ఆర్థిక వ్యవస్థలకు జీవనాధారం అన్నారు. ఈ నెల 30న హైటెక్స్‌లో నిర్వహించే ప్లంబింగ్ కాన్ఫరెన్స్‌లో కొత్త విషయాలను తెలుసుకోవచ్చన్నారు. ఇటీవల బెంగళూర్, చెన్నైలో నీటి కొరతను చూశామని.. అయితే లీకేజీల కారణంగానే 30 నుంచి 40 శాతం నీటినష్టం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 21 నుంచి 23 వరకు హైటెక్స్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరవుతారని చెప్పారు.

నర్సింగ్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

సనత్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో నర్సింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టీఎస్ఏఐ) దక్షిణ ప్రాంత ఉపాధ్యక్షురాలు డాక్టర్ జెయినీ కెంప్ కోరారు. ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 5వ ద్వైవార్షిక వేడుకలను పురస్కరించుకొని శనివారం సనత్‌నగర్ సెయింట్ థెరిసా స్కూల్ ఆవరణలో జేఎంజే స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సింగ్ సేవలు మరింత విస్తృతం చేసేందుకు వీలుగా నర్సింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఏఐ డిప్యూటీ సెక్రటరీ జనరల్ సంఘమిత్ర, రిజిస్ట్రార్ టి.విద్యావతి, ఇన్‌చార్జ్ డీడీ నర్సింగ్ ప్రొఫెసర్ విద్యులత పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న అతిథులు

ట్రాఫిక్‌పై ఓపెన్ హౌస్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 26(ఆంధ్ర జ్యోతి): పోలీస్ అమర వీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాడే పరికరాలు, సిగ్నల్స్ రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు వివరించారు. పిల్లలు చిన్నతనం నుంచి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, సరైన ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని



విద్యార్థులకు ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్ గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

సూచించారు. సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, డీసీపీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఏసీపీ తెలిపారు.



ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా ప్రొ. మొలగారం కుమార్ నియామకమయిన సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి శనివారం విద్యార్థి నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో వీసీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

\- తార్నాక, ఆంధ్రజ్యోతి



మాణికేశ్వరి నగర్‌లో ఇంద్ర మహిళా శక్తి పథకం కింద ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ డీపీఓ శ్రీనాథ్, శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, లింగయ్య, పవన్ కల్యాణ్, బోదాస్ నర్సింహ్మా పాల్గొన్నారు.

\- తార్నాక, ఆంధ్రజ్యోతి

మత విద్వేషాలను రెచ్చగొడితే కఠిన చర్యలు

● బొల్లారం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

ఇంటర్వ్యూ



తిరుమలగిరి అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని బొల్లారం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ‘ఆంధ్రజ్యోతి’కి శుక్రవారం వెల్లడించారు. రాత్రీ పగలు తేడా లేకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలనీలు, బస్తాపులలో పెట్రోలింగ్ ముమ్మరం చేశామని తెలిపారు. మత విద్వేషాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

శాంతి భద్రతలు తీసుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలో రాత్రీ పగలు తేడా లేకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. రక్షక్ వాహనాలలో సిబ్బంది అన్ని ప్రాంతాలలో తిరుగుతున్నారు. ఎలాంటి తేడా వచ్చినా తనకు రిపోర్టు అందిస్తున్నారు. రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నాం.

ముత్యాలమ్మ దేవాలయం వద్ద జరిగిన సంఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని మతాలకు చెందిన వ్యక్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశాం. దేవాలయాలు, మసీదులు, చర్చీల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయా వర్గాలకు తెలియజేశాం. సాయంత్రం పూట వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించాం.

మత విద్వేషాలు జరగకుండా చర్యలు ఏమిటి?

బొల్లారం ప్రాంతంలో ప్రార్థనా మందిరాలు, దేవాలయాలు 62 వరకు ఉన్నాయి. వాటి నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్వాహణ గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చాం. మత విద్వేషాలను రెచ్చగొడితే కమ్యూనల్ రౌడీషీట్ ఓపెన్ చేయడంతో పాటు నగర బహిష్కరణ కూడా చేస్తామని వారికి వివరించాం.

సెన్సిటివ్ కాలనీల పరిస్థితి ఎలా ఉంది?

బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రక్షణ శాఖ క్వార్టర్స్ ఉన్నాయి. సంఖ్యల్లో మాత్రమే కాలనీలు ఉన్నాయి. కాలనీ ప్రెసిడెంట్, సెక్రటరీతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించాం. రాత్రి వేల నిఘా ఉంచుతున్నాం.

రౌడీ షీటర్ల కదలికలు ఎలా ఉన్నాయి?

ఇద్దరు రౌడీ షీటర్లు ఉన్నారు. రాత్రి వేళ వాళ్ల ఇళ్ల వద్దకు వెళ్లి వారి కదలికలను గమనించడంతో పాటు వాళ్లు ఎక్కడున్నారు.. ఏం చేస్తున్నారు అనే దానిపై కూడా నిఘా పెట్టాం. వీరితో పాటు 35మంది సస్పెక్ట్ షీట్స్ ఉన్నాయి. వారిని కూడా గమనిస్తున్నాం.

పోలీస్ స్టేషన్ పరిధిని ఎన్ని సెక్టార్లుగా విభజించారు?

పోలీస్ స్టేషన్ పరిధిని మూడు సెక్టార్లుగా విభజించి ముగ్గురు ఎస్సైల సమక్షంలో ప్రాంతాలలో గస్తీ నిర్వహిస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా.. సిబ్బంది మొత్తం వెళ్లి పరిస్థితిని అదుపు తప్పకుండా చూస్తున్నాం.

రాజీవ్ రహదారిలో ప్రమాదాలు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

రాజీవ్ రహదారిని అనుకొని ఉన్న కోటేశ్వరి ఆలయం వద్ద ఫ్రీడం ఫైటర్ బంగ్లా వద్ద అధికంగా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ప్రమాదంలో గాయపడిన వారిని గాంధీ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స చేయిస్తాం.

టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

తిరుమలగిరి,అక్టోబరు26 (ఆంధ్ర జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలో టీటీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జనగామ నర్సింగరావు తెలిపారు. శనివారం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, అనురాధ, రాజశేఖర్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు పత్రాన్ని ఆమోదిస్తున్న తెలంగాణ టీడీపీ శ్రేణులు



విజేతలతో పాఠశాల డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి ఉపాధ్యాయులు

మెగా కాంపిటీషన్‌లో ఏహెచ్‌పీఎస్ విద్యార్థుల ప్రతిభ

అమీర్‌పేట, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రామయ్యనగర్‌లోని ఏహెచ్‌పీఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గత నెల 30న ఢిల్లీలో జరిగిన మెగా కాంపిటీషన్‌లో ప్రతిభ చూపారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీల్లో బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను శనివారం పాఠశాల డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఆలూరి లక్ష్మి అభినందించారు.